


21 మార్చ్ 2024

# ప్రపంచ అటవీ దినోత్సవం

అటవీ సంరక్షణకు ఆవిష్కరణలు

ప్రపంచ భూభాగంలో అడవులు 31% ఆవరించి ఉన్నాయి. అటవీ ప్రాంతాలు కోట్లాది మందికి ప్రత్యక్ష, పరోక్ష జీవనోపాధి కలిగిస్తున్నాయి. దాదాపు 160 కోట్ల మంది ప్రజలు ముఖ్యంగా 2000 పైగా ఆదివాసీ తెగలు అడవుల ఆధారంగా జీవికను సాగిస్తున్నారు. ఆహారం, నీరు, ఔషధాలు, ఆవాసాలు మొదలగు అనేక అవసరాలను అడవుల నుండి పొందుతున్నారు. మానవాళికి, ప్రపంచ పర్యావరణానికి అడవులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. 30 కోట్ల మందికి పైగా అడవులలో నివాసం ఉంటున్నారు. 5000 రకాలకు పైగా ఆహార, ఔషధ, తైలాలు, దుస్తుల ఇతర వస్తువులకు ముడి సరుకులు అందిస్తున్నాయి.

అటవీ ప్రాంతాలు అత్యంత జీవవైవిధ్యాన్ని కలిగి ఉన్నాయి. భూమిపై నివసించే 80%పైగా జంతుజాలం, వృక్షజాలం మరియు కీటకాలు, సూక్ష్మ జీవులు అడవులలో ఆవాసం ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 12% అటవీ భూమి జీవవైవిధ్య పరిరక్షణకు ప్రత్యేకించబడింది. ప్రపంచంలోమొత్తం మంచినీటి వనరులలోమూడు వంతులు అటవీ పరీవాహక ప్రాంతాలనుండే వస్తున్నాయి. నేటితరానికి, వచ్చే తరాల మనుగడకు అడవులు ఎంతో అవసరం.

పర్యావరణ, ఆర్థిక, సాంస్కృతిక, ఆరోగ్యపరమైన ప్రయోజనాలను అందించే అడవులు కనుమరుగవుతున్నాయి. అమెజాన్, కాంగో, తూర్పు ఆసియా మహా అరణ్యాలు, ఇంతర ప్రాంతాలలోని చిన్న పెద్ద అడవులు ప్రమాదంలో ఉన్నాయి. ఉష్ణమండల, సమ శీతోష్ణ అరణ్యాలు, ధ్రువ ప్రాంతపు బొరియల్ వనాలు ఏవీ సురక్షితంగా లేవు. ఏటా 1.30 లక్షలహెక్టార్ల అటవీ సంపద నశిస్తోందని, ఉష్ణమండల అడవులలో రోజు 100 వృక్ష, జీవజాతులు నశించిపోతున్నాయని పలు అధ్యనాలు తెలుపుతున్నాయి, మొత్తం కర్బన ఉద్గారాలలో18%అడవుల నరికివేత కారణంగా జరుగుతున్నాయని తెలుస్తున్నది. ఎక్కడో, దుర్గమ పర్వత ప్రాంతాలల్లో మాత్రమే కొద్దిపాటి వన సంపద మిగిలి ఉన్నది.

అంతర్జాతీయ అటవీ దినోత్సవం ప్రతి ఏటా మార్చి 21న జరుపుకోబడుతున్నది. అడవుల విశిష్టతను ప్రాముఖ్యత ను తెలియజేసి వాటి పరిరక్షణకు స్ఫూర్తినిచ్చేందుకు ఐక్యరాజ్య సమితి అధ్వర్యంలో ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా వివిధ రూపాలలో, వివిధ ప్రాంతాలలో స్థానిక, ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిల లో అనేక కార్యక్రమాలు నిర్వహించబడుతూ, అడవుల పరిరక్షణ, సుస్థిరయాజమాన్యం గురించి చాటి చెప్పబడుతుంది. అడవుల పునరుద్ధరణ ద్వారా అనేక సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ఉదహారణకు పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, జీవవైవిధ్య పరిరక్షణ వంటి సదాశయాలను సాధించగలం. బారత అటవీ విధానం ప్రకారం మైదాన ప్రాతాలలో 33 శతం, కొండ ప్రాంతాలలో 66 శతం అడవులు ఉండడం శ్రేయస్కరం అని తెలియుచున్నది. వాతావరణ మార్పుల నిరోధానికి, ప్రభావాలను తట్టుకోవడానికి ఆడవుల ఆరోగ్యం ఎంతో అవసరం. 2024 అటవీ దినోత్సవం "వినూత్న ఆవిష్కరణల' ద్వార అటవీ సంరక్షణ' అనే అంశంపై

జరుపుకోబడుతున్నది. ప్రస్తుత అటవీ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నూతన ఆలోచనలు, విధానాల ద్వార అడవుల పరిరక్షణ జరగాలి. ధృడమైన అటవీ యాజమాన్య వ్యవస్థలు నేడు అవసరం. అటవీ క్షయాన్ని నిరోధించడం, క్షీణించిన అడవుల పునరుద్ధరణ వంటి అనేక సంకల్పాలను మన ముందు ఉన్నాయి. అడవుల ప్రాముఖ్యత, పరిరక్షణ పట్ల చర్చలు సమావేశాలు జరుపుకోవడం, ఆధునిక పరిజ్ఞానం, సాంప్రదాయ విజ్ఞానాల సమ్మిళిత పరిజ్ఞానం ద్వారా అడవుల పరిరక్షణ జరగాలి. అడవుల పరిరక్షణకు సరిపడు నిధులు కేటాయించాలి. పర్యావరణ, ప్రకృతి పరిరక్షణకు విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలి. స్థానిక మొక్కలు నాటి వనవ్యాప్తికి కృషి చేయాలి. మన దైనందిన జీవితంలో వస్తు వినియోగాన్ని తగ్గించుకొని అడవుల పై ఒత్తిడిని తగ్గించాలి.

**కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సి.జి.ఆర్)** సంస్థ గత 14 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకు, సుస్థిరాభివృద్ధి కొరకు కృషి చేస్తున్నది. సి.జి.ఆర్ నేటి వరకు 34,51,681 మొక్కలను 11,02,451 మంది పాఠశాల విధ్యార్థుల భాగస్వామ్యంతో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నాటించడం జరిగింది. తూర్పుకనుమల పరిరక్షణ కోసం 3 ప్రాంతీయ, 2 జాతీయ సదస్సులను నిర్వహించి ఒక సమగ్ర నివేదికను రూపొందించింది. ఈ నివేదికను మాజీ రాష్టపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. హైదరాబాద్‌కు చేరువలో అంతర్జాతీయ స్థాయి పర్యావరణ నాయక్కత్వ శిక్షణ, పరిశోధన కోసం 'ది ఎర్త్ సెంటర్' ప్రాంగణాన్ని నెలకొల్పింది.. తెలంగాణ ప్రభుత్వంచే 2016 మరియు 2017 సం.లలో హరిత మిత్ర పురస్కారాన్ని అందుకున్నది. 2016సం.లో క్యాపిటల్ ఫౌండేషన్ ఢిల్లీవారిచే జస్టిస్ కుల్దీప్ సింగ్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నది. ప్రతి సంవత్సరం, పర్యవరణ దినోత్సవాలను జరుపుకుంటూ సమాజంలో విస్తృత చైతన్యానికి, బాధ్యతకు కృషి చేస్తున్నది. ఈ అటవీ దినోత్సవాన్ని వినూత్నంగా కొత్త ఆలోచనలతో జరుపుకోవాలని పిలుపునిస్తున్నది.

*****